నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence 04.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

**జోర్వార్**

అత్యంత తేలిక రకం యుద్ధ ట్యాంక్ 'జోర్వార్ (25 టన్నులు)'ను డీఆర్‌డీవో చీఫ్ వీ కామత్ జూలై 6న ఆవిష్కరించారు. దీన్ని డీఆర్‌డీవో అభివృద్ధి చేసింది. దీనికి సంబంధించిన ప్రాజెక్టులో నిర్మించిన మొదటి యుద్ధ ట్యాంక్ ఇది. ప్రాథమికంగా 59 జోర్వార్‌లను భారత సైన్యానికి అప్పగిస్తారు. వీటిని లఢఖ్‌లో చైనా సరిహద్దు వెంట మోహరింపజేస్తారు.

**పెజిష్కియాన్:** ఇరాన్ కొత్త అధ్యక్షుడిగా సంస్కరణవాది మసూద్ పెజెష్కియాన్ గెలుపొందినట్లు ఆ దేశ అంతర్గత వ్యవహారాల శాఖ జూలై 6న వెల్లడించింది. మసూద్ 1.7 కోట్లకు పైగా ఓట్లు సాధించగా, ప్రత్యర్థి అభ్యర్థి అతి సంప్రదాయవాద నేత సయీద్ జలీలి కి 1.3 కోట్లకు పైగా ఓట్లు వచ్చాయి.

# బ్లాక్ చైన్ సాంకేతికత - ఇస్రో ప్రాంతీయ కేంద్రాల పాత్ర

గ్రూప్-1 ప్రత్యేకం
జనరల్ ఎస్సే

**బ్లాక్ చైన్ సాంకేతికత అంటే ఏమిటి? బ్లాక్ చైన్ సాంకేతిక పరిజ్ఞానం వల్ల చేకూరే ప్రయోజనాలను వివరించండి?**

- సాధారణ పరిభాషలో బ్లాక్ చైన్ అనేది ఒక డిజిటల్ లెడ్జర్‌గా చెప్పవచ్చు. దీన్ని డిజిటల్ రూపంలో ఉన్న వికేంద్రీకరణ చేసిన పబ్లిక్ లెడ్జర్ అని కూడా పేర్కొనవచ్చు. బ్లాక్ చైన్ టెక్నాలజీ ద్వారా ప్రభుత్వ లావాదేవీలకు సంబంధించిన రికార్డులను (బ్లాక్స్) పీర్ టు పీర్ అను సంధానించిన నెట్‌వర్క్‌లోని అనేక డేటాబేస్ (చైన్స్)లో నిల్వ అవుతుంది. దీన్ని డిజిటల్ లెడ్జర్‌గా పరిగణిస్తారు. ఈ బ్లాక్ చైన్ టెక్నాలజీ మూడు ప్రధాన సూత్రాలపై ఆధారపడి పని చేస్తుంది. అవి పారదర్శకత, వికేంద్రీకరణ, జవాబుదారీతనం.

ప్రయోజనాలు

- మధ్యవర్తుల అవసరాన్ని తగ్గిస్తుంది: పరిపాలన వ్యవహారాలకు సంబంధించి సంక్షేమ, అభివృద్ధి లక్ష్యాలను పంపిణీ చేయడంలో మధ్యవర్తుల ప్రమేయం వల్ల లీకేజీలను కలిగి ఉంటాయి. ఇటువంటి టెక్నాలజీ ద్వారా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు నేరుగా చేరే విధంగా వీలు కల్పించి పాదర్శకతను పెంపొందిస్తుంది.
- భూమికి సంబంధించిన రికార్డులను భద్రపరచడం: భూమికి సంబంధిత ధ్రువ పత్రాలను డిజిటల్ రూపంలో భద్రపరచడం వల్ల భూ వివాదాలను తగ్గించవచ్చు.
- ఆరోగ్యరంగం: నీతి ఆయోగ్ అంచనా ప్రకారం ఔషధాల పంపిణీ వ్యవస్థలోని లొసుగులను నిర్మూలించి వాటి సరఫరాలో పారదర్శకతను పెంచవచ్చు. రోగుల సమాచారాన్ని భద్రపరచి వారికి అవసరమైన సేవలను అంతరాయం లేకుండా నిరంతర ప్రక్రియగా కొనసాగించవచ్చు.
- పారదర్శకతతో కూడిన ఆడిటింగ్ వ్యవస్థను సృష్టించేందుకు ఈ టెక్నాలజీ వీలు కల్పిస్తుంది.
- బ్లాక్ చైన్ టెక్నాలజీ వినియోగం వల్ల సమాచార భద్రతను పర్యవేక్షించేందుకు కొత్త పద్ధతులను వినియోగించేందుకు వీలు కల్పిస్తాయి.
- పరిపాలన రంగంలో ఒక సాంకేతిక వికేంద్రీకరణ వ్యవస్థను సృష్టించేందుకు వీలు కల్పిస్తుంది.
- పై విధంగా బ్లాక్ చైన్ సాంకేతిక వినియోగం ద్వారా ప్రస్తుత వ్యవస్థలో ఉన్నటువంటి లోటుపాట్లను సరిదిద్దేందుకు వీలు కల్పించే పరిపాలనలో పారదర్శకత జవాబుదారీతనం పెంపొందించేందుకు ఒక పటిష్ట వ్యవస్థను రూపొందించి సామాజిక న్యాయం, ఆర్థికాభివృద్ధిని పెంపొందిస్తుంది.



**దేశంలో ఇస్రో కార్యకలాపాల్లో దాని ముఖ్యమైన ప్రాంతీయ కేంద్రాల పాత్రను చర్చించండి?**

- దేశంలో అంతరిక్ష కార్యక్రమాలకు సంబంధించిన పరిశోధనలు ఇస్రో దాని ప్రాంతీయ కేంద్రాల ద్వారా నిర్వహిస్తూ ఉంటుంది. ప్రాంతీయ కేంద్రాల ప్రధాన లక్ష్యం వివిధ జాతీయ కార్యక్రమాలకు సంబంధించిన స్పేస్ టెక్నాలజీలను అభివృద్ధి చేయడం, అమలు పరచడం. ఇస్రో కౌన్సిల్, ప్రధాన కేంద్రం బెంగళూరులో ఉంది. అంతరిక్ష కార్యక్రమాలకు అవసరమైన దిశానిర్దేశాలు, శాస్త్రీయపరమైన అంశాలు, నిర్వహణ పనులకు ఇది ప్రధాన కేంద్రంగా వ్యవహరిస్తుంది.

**ఇస్రో ప్రాంతీయ కేంద్రాల పాత్ర**

- **విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్:** కేరళలోని తిరువనంతపురంలో ఉంది. ఇది అంతరిక్ష కార్యక్రమాలకు అవసరమైన రాకెట్లు, లాంచ్ వెహికిల్ల కార్యకలాపాలకు ప్రధాన కేంద్రంగా ఉంటుంది.
- **ఐఎస్ఆర్ఐ శాటిలైట్ (బెంగళూరు) సెంటర్:** ఉపగ్రహ సాంకేతికలకు సంబంధించి ప్రధాన కేంద్రంగా వ్యవహరిస్తుంది.
- **నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ:** రిమోట్ సెన్సింగ్ శాటిలైట్ల సమాచారాన్ని సేకరించడం, ప్రాసెసింగ్ చేయడం, ఇతర శాఖలకు చేరవేయడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తుంది. ఇది ఒక స్వయంప్రతిపత్తి గల సంస్థగా వ్యవహరిస్తుంది. దీని కార్యాలయం హైదరాబాద్‌లో ఉంది.
- **ఇన్‌శాట్ మాస్టర్ కంట్రోల్ ఫెసిలిటీ:** దీని కార్యాలయం కర్ణాటకలోని హసన్‌లో ఉంది. ఇన్‌శాట్ ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టిన తర్వాత తదుపరి కార్యకలాపాలను ఇక్కడి నుంచి నిర్వహిస్తుంటారు. దీనికి సంబంధించిన రెండో కేంద్రాన్ని 2005లో భోపాల్‌లో స్థాపించారు.

**నేషనల్ మిసో స్ఫియర్ ట్రోపో స్ఫియర్ రాడార్ ఫెసిలిటీ:** దీని కార్యాలయం తిరుపతిలో ఉంది. ఇది ఒక స్వయం ప్రతిపత్తి సంస్థగా వ్యవహరిస్తుంది. పర్యావరణ పరిశోధనకు సంబంధించి జాతీయ, అంతర్జాతీయ శాస్త్రవేత్తలకు సమాచార కేంద్రంగా పని చేస్తుంది.

- **షార్ (శ్రీహరికోట హై ఆల్టిట్యూడ్ రేంజ్ సెంటర్):** ఇది ఇస్రో ప్రధాన లాంచింగ్ కేంద్రం. షార్ ఒడిశాలోని బాలాసోర్, కేరళ నుంచి కూడా లాంచింగ్ కార్యక్రమాలను చేపడుతుంది.
- **స్పేస్ అప్లికేషన్ సెంటర్:** దీని ప్రధాన కేంద్రం అహ్మదాబాద్‌లో ఉంది. ఇక్కడ అంతరిక్షానికి సంబంధించిన పరిశోధనలు, అంతరిక్ష రంగానికి చెందిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు.
- ఈ విధంగా ఇస్రో అంతరిక్ష కార్యకలాపాల్లో దానికి చెందిన వివిధ ప్రాంతీయ కేంద్రాలు సహాయ సహకారాలు అందిస్తూ అంతరిక్ష పరిశోధన రంగాన్ని అభివృద్ధి పరుస్తున్నాయి.

ప్రకాశ్,
ఏమర్స్ విల్
హైదరాబాద్



3వ పేజీ తరువాయి

**47. ఇది తెలంగాణలో జరుపుకొనే, దేవతలను గౌరవించే గిరిజన పండుగ. జయశంకర్ భూపాలపల్లి జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో జాతర ప్రారంభమైంది. ఇది అన్యాయంగా చట్టానికి వ్యతిరేకంగా పాలించిన పాలకులతో సమ్మక్క, సారలమ్మ చేసిన పోరాటాన్ని గుర్తుకు తెస్తుంది?**

1) కొమురవెల్లి మల్లన్న జాతర
2) సమ్మక్క సారక్క జాతర
3) ఐనవోలు మల్లన్న జాతర
4) చిత్తారమ్మ జాతర

**48. కింది వాటిలో శాతవాహనుల తొలి రాజధాని ఏది?**

1) ధరణికోట  2) అమరావతి
3) కోటిలింగాల  4) పైఠాన్

**49. 1950, జనవరి 26న హైదరాబాద్ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రిగా ఎవరు నియమితులయ్యారు?**

1) ఎంకే వెల్లోడి
2) డా. బూర్గుల రామకృష్ణారావు
3) ఖాసిం రిజ్వీ
4) కొండా వెంకట రెడ్డి

**50. కింది వాటిలో సరి కానిది?**

1) తెలంగాణ రాష్ట్రానికి దక్షిణాన తమిళనాడు సరిహద్దుగా ఉంది
2) తెలంగాణ రాష్ట్రానికి పశ్చిమాన కర్ణాటక సరిహద్దుగా ఉంది
3) తెలంగాణ రాష్ట్రానికి ఉత్తరాన మహారాష్ట్ర సరిహద్దుగా ఉంది
4) తెలంగాణ రాష్ట్రానికి తూర్పున ఆంధ్రప్రదేశ్ సరిహద్దుగా ఉంది

**51. తెలంగాణ భౌతిక భౌగోళిక అంశాల ఆధారంగా కింది జతలను పరిగణించి, సరైన జతను గుర్తించండి?**

ఎ. సరిహద్దును పంచుకుంటుంది– అరేబియా సముద్రంతో
బి. విస్తీర్ణ పరంగా 2వ అతిపెద్ద రాష్ట్రం– తెలంగాణ
సి. తెలంగాణ భూ పరివేష్టిత ప్రాంతం
1) ఎ, బి  2) బి, సి  3) ఎ  4) సి

**52. వాటిలో రాతి శిల్పాలను రూపొందించే పురాతన కళ ఇప్పటికీ ఉన్న ఏకైక ప్రదేశం ఏది?**

1) నిర్మల్ పట్టణం
2) కరీంనగర్ జిల్లా రామడుగు
3) వరంగల్ జిల్లా పెంబర్తి
4) హైదరాబాద్

**53. తెలంగాణలోని కళలు, చేతిపనులకు సంబంధించి కింది వాక్యాల్లో సరైనవి?**

ఎ. బిద్రి క్రాఫ్ట్ అనేది లోహ వస్తువులను తయారు చేసే కళ
బి. సిల్వర్ ఫిలిగ్రీ అనేది వరంగల్ జిల్లాలో అభివృద్ధి చెందిన కళ
సి. చేర్యాల పెయింటింగ్‌లు సాధారణంగా భారతీయ పౌరాణిక ఇతిహాసాల దృశ్యాల చిత్ర ప్రదర్శన
1) ఎ, బి  2) బి, సి
3) ఎ, సి  4) సి

**54. కింది వాటిలో ఏది సత్యం కాదు?**

ఎ. పెంబర్తి మెటల్ క్రాఫ్ట్ కాకతీయ రాజవంశం పాలనలో దాని వైభవాన్ని చూసింది
బి. సున్నితమైన చెక్క బొమ్మలు, డ్యూకో పెయింటింగ్‌లను కలిపి నిర్మల్ ఆర్ట్ అని పిలుస్తారు
1) ఎ  2) బి
3) ఎ, బి  4) ఏదీకాదు

**55. కరీంనగర్ సిల్వర్ ఫిలిగ్రీ ఏ సంవత్సరంలో జీఐ ట్యాగ్‌ను పొందింది?**

1) 2007  2) 2014
3) 2015  4) 2021

**56. తెలంగాణ వారసత్వ సంపదకు సంబంధించి కింది ప్రకటనల్లో ఏది సత్యం?**

ఎ. ఫోర్ట్ శంగఢ్ నిర్మల్ పట్టణానికి సమీపంలో ఉంది
బి. ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూరు వాయవ్య శివార్లలో ఉన్న కోట, ఈద్గా చివరి కుతుబ్ షాహీ శైలి చారిత్రక నిర్మాణం
సి. రాయికల్ గ్రామంలోని కేశవర్దన పంచముఖ లింగేశ్వరాలయంలోని తూర్పు క్షేత్రం సూర్యదేవునికి అంకితం చేయబడింది
డి. ఎలగందల ఖిలాదార్, ముబారిజుల్ ముల్క్ జఫరుద్దౌలా మీర్జా ఇబ్రహీం ఖాన్ ధోన్సా 1747లో ఫ్రెంచ్ ఇంజినీర్ల సాంకేతిక సలహాతో జగిత్యాలలో కోటను నిర్మించారు
1) ఎ, బి, సి  2) బి, సి, డి
3) ఎ, బి, డి  4) ఎ, బి, సి, డి

**57. కింది వాటిలో నిర్మించిన సమయానికి అనుగుణంగా (అతి పురాతనమైనది నుంచి అతి నవీనమైనది వరకు) అమర్చండి?**

ఎ. బాద్‌షాహీ అషుర్ ఖానా
బి. బ్రిటిష్ రెసిడెన్సీ కోఠి మహిళా కాలేజీ
సి. ది గన్‌ఫౌండ్రీ
డి. పంచకూట దేవాలయం
1) డి, ఎ, సి, బి  2) ఎ, డి, సి, బి
3) ఎ, డి, బి, సి  4) డి, ఎ, బి, సి

**58. పశుమిత్రలు ఎవరు?**

1) జంతువులను కొనుగోలు చేయడానికి శిక్షణ పొందిన వ్యక్తి
2) జంతువులను మేపడానికి శిక్షణ పొందిన వ్యక్తి
3) పశుపోషణలో ఉన్న రైతులకు మార్గనిర్దేశం చేసేందుకు శిక్షణ పొందిన వ్యక్తి
4) అనారోగ్యంతో ఉన్న అడవి జంతువులను పట్టుకోవడానికి శిక్షణ పొందిన వ్యక్తి

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1-1, | 2-2, | 3-3, | 4-2, | 5-1, |
| 6-3, | 7-4, | 8-1, | 9-2, | 10-1, |
| 11-3, | 12-1, | 13-4, | 14-1, | 15-1, |
| 16-2, | 17-4, | 18-4, | 19-1, | 20-2, |
| 21-3, | 22-2, | 23-4, | 24-2, | 25-3, |
| 26-1, | 27-3, | 28-3, | 29-1, | 30-1, |
| 31-4, | 32-3, | 33-2, | 34-3, | 35-1, |
| 36-1, | 37-1, | 38-3, | 39-1, | 40-3, |
| 41-4, | 42-2, | 43-3, | 44-2, | 45-3, |
| 46-1, | 47-2, | 48-3, | 49-1, | 50-1, |
| 51-4, | 52-2, | 53-3, | 54-4, | 55-1, |
| 56-4, | 57-1, | 58-3. | | |